క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 7న విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ టౌన్ డీఈ జి.సాంబరెడ్డి తెలిపారు. విద్యుత్ నగర్, దీన్‌దయాళ్ నగర్, పోస్టల్ కాలనీ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ శివారులోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు సోమవారం అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ ఎస్.మల్లికార్జున్ తెలిపారు. గొర్రెకుంట, కీర్తినగర్, గరీబ్‌నగర్, ప్రగతి ఇండస్ట్రీయల్ ప్రాంతాల్లో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

త్రిమూర్తిగా రాజరాజేశ్వరి

హన్మకొండ కల్చరల్: వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న రాజరాజేశ్వరి దేవి దేవాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకుడు యెల్లంభట్ల లక్ష్మణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి బేరుండా క్రమంలో చతుషష్టి ఉపచార పూజలు ఆదివారం నిర్వహించారు. అనంతరం త్రిమూర్తి అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ వద్దిరాజు వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

అన్నప్రసాద వితరణ

కాశిబుగ్గ: 19వ డివిజన్ వివేకానంద కాలనీలో వివేకావాహిని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భక్తులకు ఆదివారం అన్నప్రసాద వితరణ చేశారు. అంతకుముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మాజీ కార్పొరేటర్లు ఓని భాస్కర్, బయ్యా స్వామి, సముద్రాల పరమేశ్వర్లను ఉత్సవ కమిటీ సభ్యులు సన్మానించారు. సమితి అధ్యక్షుడు ఊరటి రవీందర్‌రెడ్డి, ఎరుకుల రఘునారెడ్డి పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

వరంగల్ చౌరస్తా: డాక్టర్ మడత భాస్కర్ రచించిన 'ఓ ఆదివారం రోజున' పుస్తక ఆవిష్కరణ వర్చువల్‌గా ఆదివారం జూమ్‌లో వరంగల్‌లో జరిగింది. చక్రవర్తుల రాధాకృష్ణ సాహితీ వేదిక జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొట్లపల్లి శ్రీనివాస్‌రావు హాజరు కాగా, అతిథులుగా ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు, కుందావజ్జల కృష్ణమూర్తి, పిల్లలమర్రి రాములు, పరాశర భట్టర్ రఘునాథాచార్యులు, పాక రమేష్‌బాబు, మహమ్మద్ షరీఫ్ హాజరయ్యారు. కార్యక్రమంలో డాక్టర్ మద్దిరాల సత్యనారాయణ రెడ్డి, మునుకుంట్ల మధుకర్ పాల్గొన్నారు.

అబ్దుల్‌కలాం పురస్కారం ప్రదానం



హన్మకొండ చౌరస్తా: దక్షిణాది రాష్ట్రాల ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్ సంస్థ ప్రతిఏటా అందించే ఏపీజే అబ్దుల్‌కలాం జాతీయ ప్రతిభా పురస్కారానికి హనుమకొండలోని రామప్ప జూనియర్ కళాశాల కరస్పాండెంట్ ఐలి కర్ణాకర్‌గౌడ్ ఎంపికయ్యారు. ఈమేరకు ఆ సంస్థ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కేఎస్ లక్ష్మణరావు, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నాగయ్య ఆదివారం ఓ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 15వ తేదీన ఏపీజే అబ్దుల్‌కలాం జయంతి ఉత్సవాల్లో భాగంగా 20వ తేదీన గుంటూరులో జరగనున్న కార్యక్రమంలో కర్ణాకర్‌గౌడ్‌కు అవార్డు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

వీరస్వామికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కేయూలోని తెలుగు విభాగం పరిశోధకుడు ఎం.వీరస్వామికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. డాక్టర్ ఎస్వీ.సత్యనారాయణ రచనలు – పరిశీలన అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి వీరస్వామికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ నర్సింహచారి తెలిపారు.

జూనియర్ అసిస్టెంట్‌కు పదోన్నతి

మడికొండ: మడికొండలోని మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.భాస్కర్‌కు కార్యనిర్వహణ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నుంచి ఉత్తర్వులను భాస్కర్ అందుకున్నారు. హనుమకొండలోని శ్రీరామ మందిర దేవస్థానానికి కార్యనిర్వహణ అధికారిగా నియమించారు.

పలువురిపై కేసు నమోదు

ఖిలా వరంగల్: వ్యక్తిపై దాడికి పాల్పడిన ఘటనలో దంపతులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు. వరంగల్ ఉర్సు కరీమాబాద్‌కు చెందిన ఎండీ సుల్తాన్, అతడి భార్య పర్వీన్ కలిసి ఇదే ప్రాంతానికి చెందిన ఎండీ బియాబానీని కొట్టారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. అలాగే, బైక్‌ను ఆటో ఢీకొన్న ఘటనలో హనుమకొండ యాదవనగర్‌కు చెందిన జాటోతు మధుపై బాధితుడు రామన్నపేటకు చెందిన కొండ్రా రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మరో ఘటనలో బైక్‌ను ఢీకొన్న కారు యజమాని వరంగల్ విశ్వనాథకాలనీకి చెందిన మందాటి రవీందర్‌పై బాధితుడు ఆశాలపల్లికి చెందిన వాసం భానుప్రకాశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

భద్రకాళి దేవాలయానికి పోటెత్తిన భక్తులు

- అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందులు
- రోడ్డుపై వాహనాల పార్కింగ్‌తో రాకపోలకు అంతరాయం

హన్మకొండ కల్చరల్: శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భద్రకాళి దేవాలయానికి భక్తులు ఆదివారం పోటెత్తారు. క్యూలైన్ ద్వారా అమ్మవారి దర్శనానికి 2గంటల సమయం పట్టింది. ఆలయ అధికారులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మహాలక్ష్మీ దేవి అలంకరణలో భద్రకాళి అమ్మవారు భక్తులకు దర్శనమించారు. ఆలయ ఎదురుగా ఉన్న వాహన పార్కింగ్ స్థలం కిటకిటలాడింది. ఆలయం వద్ద ఎటువైపు చూసిన కిలోమీటరు దూరం వరకు రహదారికి ఇరువైపులా వాహనాలను పార్కింగ్ చేశారు.



దర్శనానికి క్యూలో ఉన్న భక్తులు

దాంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఒక సందర్భంలో ట్రాఫిక్ స్తంభించిపోగా మట్టివాడ, ట్రాఫిక్ పోలీసులు రంగప్రవేశం చేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించలేక చేతులెత్తేసినట్లు తెలిసింది. దాంతో దర్శనానికి రోజంతా సమయం పట్టిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.

ట్రాఫిక్‌ను పర్యవేక్షించిన ఇన్‌స్పెక్టర్ గోపి

శరన్నవరాత్రి మహోత్సల సందర్భంగా భద్రకాళి దేవాలయ పార్కింగ్ స్థలాన్ని మట్టివాడ ఇన్‌స్పెక్టర్ గోపి ఆదివారం సందర్శించారు. వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆయన పరిశీలించారు. పార్కింగ్ స్థలానికి చేరుకునేందుకు వాహనదారులకు ఇన్‌స్పెక్టర్ పలు సూచనలు చేశారు. వాహనాల్లో ఆలయానికి తరలివస్తున్న భక్తులు పార్కింగ్ స్థలానికి ప్రవేశించడానికి ప్రధానంగా నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయం మీదుగా శ్రీజ్ఞాన సరస్వతి గుడి కమాన్ మీదుగా పార్కింగ్ స్థలానికి చేరుకోవాలని, అమ్మవారి దర్శనం అనంతరం ఎల్బీ కళాశాల వెనుక రోడ్డు కాపువాడ మీదుగా బయటకు వెళ్లాలని సూచించారు. వాహన రద్దీ లేకుండా వన్‌వే చేపడుతున్నామని, భక్తులు సూచనల పాటించి సహకరించాలని ఆయన కోరారు.

చిన్నవడ్డేపల్లిలో వేడుకలు నిర్వహించాలి

వరంగల్: వరంగల్ చిన్నవడ్డేపల్లి చెరువు (పద్మనగర్)లో బతుకమ్మతో పాటు దసరా వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు సహాయ సహకారం అందిస్తానని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు అన్నారు. హనుమకొండ రాంనగర్‌లోని స్వగృహంలో ఆయనను కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ఆదివారం కలిసి సన్మానించారు. అనంతరం బతుకమ్మ, రావణ వధ, దసరా వేడుకల ఏర్పాట్లకు సహకరించాలని ఉత్సవ కమిటీ ప్రతినిధులు కోరారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, కన్వీనర్ బయ్య స్వామి, ఓని స్వర్ణలత భాస్కర్, గుల్లపల్లి రాజ్‌కుమార్, కాంగ్రెస్



పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

నాయకులు గోపాల్ నవీన్‌రాజ్, చిలువేరు శ్రీనివాస్, రాచర్ల శ్రీనివాస్, గోరంట్ల మనోహర్, మీసాల ప్రకాష్, శ్రీనివాస్, ఎరుకల రఘునారెడ్డి, దాసరి రాజేష్, సాంబరాజు, ఓంప్రకాష్ కొలారియా, థామస్, కూచన రవీందర్, జి.సత్యనారాయణ, ములుక సురేష్, ఆర్.యాదగిరి, సింధం చంద్రశేఖర్, ఉత్సవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

సారంగపాణి ఆశయాలు కొనసాగించాలి

ఖిలా వరంగల్: సీపీఎం నేత, పలు కార్మిక సంఘాల నాయకుడు సుతారి సారంగపాణి ఆశయాలను కొనసాగించాలని సీపీఎం రాష్ట్ర నేత జి.రాములు, సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, కార్పొరేటర్ ఉమ, బార్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తీగల జీవన్‌గౌడ్, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యురాలు నలిగంటి రత్నమాల, సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి గద్దం రమేష్ పిలుపునిచ్చారు. ఖిలా వరంగల్ పడమరకోటలో సీపీఎం నాయకుడు ఎనుగంటి రాజు, పిట్ట మహేందర్ అధ్యక్షతన సారంగపాణి సంతాప సభను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సారంగపాణి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు



నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

మాట్లాడుతూ సారంగపాణి మృతి పార్టీ, కార్మిక లోకానికి తీరని లోటని అన్నారు. కార్యక్రమంలో సింగారపు బాబు, నాగపూరి వెంకటేశ్వర్లు, కాంపల్లి అర్జున్, వేణు, ఎల్లయ్య, సాగర్ల శ్రీను, తిరుపతి, శ్రీలత, సుజాత, రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఎన్నిక, నియామకం

ఆకాశవాణి వ్యాఖ్యాతల కమిటీ ఎన్నిక

హన్మకొండ చౌరస్తా: ఆకాశవాణి వరంగల్ కేంద్రం జిల్లా వ్యాఖ్యాతల నూతన కార్యవర్గం ఎన్నికలు హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో ఆదివారం జరిగాయి. ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించిన డాక్టర్ పసుల ఎల్లయ్య ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగినట్లు వెల్లడించారు. అధ్యక్షుడిగా మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా అర్వం సదానందం, కోశాధికారిగా పి.శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా గాదె శ్యామ్, బి.చైతన్య, స్వప్న, సహాయ కార్యదర్శులుగా ఎం.స్రవంతి, కే.రామకృష్ణాచారి, గౌరవ అధ్యక్షుడిగా పల్లె నాగేశ్వర్‌రావు, సలహాదారులుగా పి.ఎల్లయ్య, మగ్దూం, వాణి, శ్రీకృష్ణ, చంద్రశేఖర్ రావు, ప్రచార కార్యదర్శులుగా సందెల కిశోర్, గడ్డం శోభారాణి, సాంస్కృతిక కార్యదర్శులుగా సుమలత, శ్రీనివాస్, సమ్మనయ కర్తలుగా భాగ్య, వాణి, కార్యవర్గ సభ్యులుగా శ్యామల, స్వాతి, సంధ్యారాణి, సతీష్ ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకుడు ఎల్లయ్య తెలిపారు.

రెడ్డి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కిషన్‌రెడ్డి

కాజీపేట అర్బన్: తెలంగాణ రెడ్డి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అర్జుల కిషన్‌రెడ్డిని నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జైపాల్‌రెడ్డి ఆదివారం ప్రకటించారు. హనుమకొండ అభిరామ్ గార్డెన్స్‌లో ఆదివారం జరిగిన హనుమకొండ జిల్లా రెడ్డి సంఘం ముఖ్య నాయకుల సమావేశంలో జైపాల్‌రెడ్డి మాట్లాడారు. నిరుపేద రెడ్ల సమస్యల పరిష్కారానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని సూచించారు. రెడ్డి కార్పొరేషన్‌కు ప్రభుత్వం నిధులు కేటాయించాలని, పాలక వర్గాన్ని ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ కమిషన్‌ను రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్ల సంజీవరెడ్డి, ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, రావుల నర్సింహారెడ్డి, దామోదర్ రెడ్డి, సంజీవరెడ్డి, వీరారెడ్డి, విజయప్రకాష్ రెడ్డి, సురేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్

ఖిలా వరంగల్: ఆర్యవైశ్య మహాసభ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నాయుడు పెట్రోల్‌బంక్ సమీపంలో శ్రీవేంకటేశ్వర డెవలప్‌మెంట్ సొసైటీ కాలనీ అధ్యక్షుడు నాగబండి శ్రీనివాస్ గుప్తా నియమితులయ్యారు. ఆర్యవైశ్య రాష్ట్ర మహాసభ ప్రతినిధుల నుంచి నియామక పత్రం అందుకున్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. కాగా, తన నియామనికి సహకరించిన ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, సభ్యులకు శ్రీనివాస్ గుప్తా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా తిరుపతి

హసన్‌పర్తి: ఆత్మకూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా హసన్‌పర్తి మండలం అన్నాసాగరం గ్రామానికి చెందిన తంగళ్లపల్లి తిరుపతి నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

జవహర్ కాలనీ అభివృద్ధి కమిటీ ఎన్నిక

హసన్‌పర్తి: 56వ డివిజన్ జవహర్‌కాలనీ అభివృద్ధి కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా బైరి సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎతిరాజుల సునీల్, కార్యదర్శిగా కొత్తపల్లి అమర్, కోశాధికారిగా మట్టపల్లి రణధీర్, ఉపాధ్యక్షులుగా మట్టపల్లి సాంబయ్య, కంటే సత్తయ్య, తుమ్మల శోభారాణి, ఆర్గనైజర్ సెక్రటరీలుగా పులి శ్రీనివాస్, పులి రాజేష్‌లతో పాటు ఐదుగురు సంయుక్త కార్యదర్శులు, ఏడుగురు ముఖ్య సలహాదారులు, తొమ్మిది మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

డీఏలు వెంటనే విడుదల చేయాలి



మాట్లాడుతున్న అసోసియేషన్ రాష్ట్ర బాధ్యుడు

కాశిబుగ్గ: పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. కాశిబుగ్గలో పెన్షనర్స్ కాశిబుగ్గ యూనిట్ సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెన్షనర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న డీఏలు చెల్లించి పీఆర్సీ అమలు చేయాలని కోరారు. సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెలిశోజు రామ మనోహర్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.రాజయ్య, తుమ్మ వీరయ్య, ఎన్.సదానందం, ఎండి.మదార్ సాహెబ్, పి.రత్నం, కె.డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

లోకాయుక్త కోర్టులను బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సుదర్శన్

ఖిలా వరంగల్: దేశవ్యాప్తంగా లోకాయుక్త కోర్టులు మరింత బలోపేతం చేయాలని ఆల్ ఇండియా వెల్ఫేర్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి మొగిలిచెర్ల సుదర్శన్ కోరారు. తమిళనాడలోని మధురై నగరంలోని గోల్డ్ స్మిత్ హాల్‌లో జాతీయ చైర్మ విఖ్యాత్ షేనాయ్ ఆధ్వర్యంలో ఏఐసీడబ్ల్యూసీ దక్షిణాది రాష్ట్రాల అధ్యక్షుడు తిరుపతి రాజన్ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల సమాఖ్య సదస్సు ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రధాన సమస్యలు, ప్రజా ప్రతినిధులు ప్రజాధన దుర్వినియోగం, ఆర్థిక అక్రమాలు, భూ ఆక్రమణలు అతి తీవ్రమైన నేపథ్యంలో వీటిని నియంత్రించి నేరస్తులను గుర్తించి శిక్షించాలని సూచించారు. సమావేశంలో సభ్యుల ప్రవేశపెట్టగా లోకాయుక్త బలోపేతానికి తీర్మానం చేశారు. ఈ సమావేశంలో పలు రాష్ట్రాల జాతీయ సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ తప్పనిసరి

మామునూరు: ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని మోకు దెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్‌గౌడ్ అన్నారు. వరంగల్ నక్కలపెల్లి రోడ్డులోని జీఎం కన్వెన్షన్ హాల్‌లో విద్యుత్ శాఖ అధికారి మదూరి సోమయ్య పదవీ విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య – సునీత దంపతులను సన్మానించారు. అనంతరం రమేష్‌గౌడ్ మాట్లాడుతూ పదవీ విరమణ అనంతరం ప్రజాక్షేత్రంలో ఉండి సేవా కార్యక్రమంలో సోమయ్య ముందుండాలని సూచించారు. కార్యక్రమంలో గోపా గౌరవ అధ్యక్షుడు పోశాల పద్మ, స్వామిగౌడ్, కన్నా సాంబయ్య, ఉమ్మగాని గణేష్, జక్కుల మధు, పోశాల సురేష్, వెంకటేశ్వర్లు, కందుకూరి



సోమయ్యను సన్మానిస్తున్న రమేష్, తదితరులు

లక్ష్మీనారాయణ, ఉట్కూరి అశోక్, నర్మెట వెంకటరమణ, రాజయ్య, రాజుగౌడ్ యూనియన్ నాయకులు ఇ.శ్రీధర్, మహేందర్, రాజిరెడ్డి, సదయ్య, బచ్చయ్య, గణేశ్‌నగర్ వాసులు జి.విజయ్, వీరయ్య, రాజేశ్వర్, నర్సయ్య, సదానందం, బి.అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంతో ఏకాగ్రత పెంపు

హన్మకొండ చౌరస్తా: చిత్రలేఖనం, బొమ్మల తయారీతో చిన్నారుల్లో ఏకాగ్రత పెంపొందుతుందని సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ డైరెక్టర్ సాగంటి మంజుల అన్నారు. డ్యూయల్ ఫెస్ట్ పేరుతో హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో చిన్నారులకు దేవీ నవరాత్రి ఉత్సవాల అంశంతో చిత్రలేఖనం, మట్టి బొమ్మల తయారీ పోటీలను ఆదివారం నిర్వహించినట్లు ఆమె తెలిపారు. పోటీలకు 60 మంది చిన్నారులు హాజరయ్యారని, ప్రతిభ కనబరిచిన చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు, పాల్గొన్న ప్రతీ ఒక్కరికి సర్టిఫికెట్ అందజేసి



చిన్నారులతో మంజుల, తదితరులు

నట్లు మంజుల వివరించారు. సంస్థ సలహాదారుడు నిమ్మల శ్రీనివాస్, ఆర్టిస్ట్ దూడపాక రమేష్, కార్టూనిస్టు చంద్ర, సాయిరాం, సంజన పాల్గొన్నారు.

ఐకమత్యానికి ఆదర్శం.. ఆర్యవైశ్య మహాసభ వేదిక



అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీనివాస్

వరంగల్ చౌరస్తా: ఐకమత్యానికి ఆర్యవైశ్య మహాసభ వేదిక ఆదర్శమని రాష్ట్ర అధ్యక్షుడు అమరావతి లక్ష్మీనారాయణ అన్నారు. వరంగల్ హంటర్ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆర్యవైశ్య మహాసభ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమం వంగవీటి అశోక్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా మహాసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు, కోశాధికారి గది శ్రీనివాస్ గుప్తాతోపాటు 13 విభాగాల్లో 250 మంది ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అతిపెద్ద సంస్థ అయిన ఆర్యవైశ్య మహాసభ 120 ఏళ్ల చరిత్ర కలిగి ఉందని, రెండు లక్షల సభ్యత్వాలు ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో 28 జిల్లాల్లో జిల్లా కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతామని వివరించారు. రాష్ట్ర మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ రేణిగుంట్ల గణేష్‌గుప్తా, కోశాధికారి కొండ్ల మల్లికార్జున్, తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం అధ్యక్షుడు ఎరుపుల రామకృష్ణ, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రతినిధులు సుష్మ, చింతల రవి, కైలాస శ్రీనివాస్, గంప శ్రీనివాస్, ముక్త శ్రీనివాస్, పాల మధు తదితరులు పాల్గొన్నారు.

కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



వినతిపత్రం అందజేస్తున్న గద్దం సుధాకర్

కాశిబుగ్గ: నిరుపేద కళాకారులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని సకల కళా సాంస్కృతిక మండలి వ్యవస్థాపక అధ్యక్షుడు గద్దం సుధాకర్ కోరారు. ఈమేరకు హనుమకొండలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావును ఆదివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో భాగంగా ఆటపాటలతో తమవంతు పాత్ర పోషించిన కళాకారులకు రాష్ట్రం వచ్చాక ఆదుకుంటామని గత ప్రభుత్వం హామీ ఇచ్చి విస్మరించిందని విమర్శించారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా తమను ఆదుకోని ఇళ్లు ఇవ్వాలని వారు కోరారు. కార్పొరేటర్ చింతాకుల అనిల్ ఆధ్వర్యంలో కళాకారుల పేర్లను మురళికి అందజేశారు.

వందో వసంతంలోకి ఆర్ఎస్ఎస్



మాట్లాడుతున్న ఉదయ్‌కుమార్



కాశిబుగ్గ: కవాతు నిర్వహిస్తున్న కార్యకర్తలు

వరంగల్ చౌరస్తా: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పడి 99 ఏళ్ల పూర్తి చేసుకొని వందో వసంతలోకి అడుగు పెట్టబోతోందని ఎన్ఐటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఖానాపురం ఉదయ్‌కుమార్ తెలిపారు. వరంగల్‌లోని తిలక్ రోడ్డు, కాశిబుగ్గ శివాలయంలో పద సంచలన్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించిన అనంతరం వివేకానంద కళాశాల ఆవరణలో నగర సంఘచాలక్ చాదుర్తి ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ 1925లో విజయ దశమి రోజున ఆర్ఎస్ఆర్ నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ ఆవిర్భావించిందని గుర్తుచేశారు. జగద్గురు స్థానాన్ని చేరుకునేందుకు ఆర్ఎస్ఎస్ పనిచేస్తోందని వివరించారు.

కాశిబుగ్గలో ఆర్ఎస్ఎస్ కవాతు

కాశిబుగ్గ: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) 99 ఏళ్లు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆర్ఎస్ఎస్ కాశిబుగ్గ నగర్ ఆధ్వర్యంలో ఆదివారం కవాతు నిర్వహించారు.

30న నరకాసుర వధ ఉత్సవాలు

ఖిలా వరంగల్: ఈనె 30న వరంగల్ ఉర్సు రంగలీల మైదానంలో నరకాసుర వధ ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు, కార్పొరేటర్ మరుపల్లి రవి తెలిపారు. ఈమేరకు వరంగల్ కరీమాబాద్‌లో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నరక చతుర్ధిని జరుపుకున్న తర్వాతే దీపావళి జరుపుకోవటం సంప్రదాయంగా వస్తుందని అన్నారు. ఉర్సు రంగలీల మైదానంలో నిర్వహించనున్న నరకాసుర వధ ఉత్సవాలకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కోరారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ మరుపల్లి రవి

ఉత్సవ కమిటీ ప్రతినిధులు శ్యామలరావు, కనుకుంట్ల రవి, రామ్మూర్తి, గౌతమ్, కొమురెల్లి, శివ, రామనాథం, నర్సింహ, రాజు రంజిత్ పాల్గొన్నారు.

9న 'ఎమ్మార్పీఎస్ చలో కలెక్టరేట్'



మాట్లాడుతున్న సుకుమార్ మాదిగ

నయీంనగర్: సీఎం రేవంత్‌రెడ్డి వైఖరిని నిరసిస్తూ ఈనెల 9న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు జి.సుకుమార్ మాదిగ తెలిపారు. హనుమకొండ లష్కర్‌సింగారం ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో సుకుమార్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ చేస్తామని అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చి, ఎస్సీ వర్గీకరణ చేయకుండానే 11,062 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం మాదిగలకు ద్రోహం చేసినట్లే అని ఆరోపించారు. చలో కలెక్టరేట్ నిరసన కార్యక్రమాన్ని మాదిగ కులస్తులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎర్ర రాము, మంద స్వరాజ్ మాదిగ, రాజేష్ మాదిగ, ఎల్లేష్, భిక్షపతి, బాబు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

పండుగల వేళ జాగ్రత్త..

వరంగల్: బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇంతేజార్‌గంజ్ ఇన్‌స్పెక్టర్ మచ్చ శివకుమార్ సూచించారు. ఈమేరకు గత రెండు రోజులుగా పోలీసుస్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో ఆటోకు మైక్ బిగించి ఆడియో ద్వారా నగరవాసులకు జాగ్రత్తలు చెబుతున్నారు. సెలవుల్లో ఆభరణాలు, నగదును ఇంట్లో పెట్టుకోవద్దని, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని సూచించారు. షాపింగ్ కోసం రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో చైన్‌స్నాచింగ్ జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబురాలు



కేయూ ఎస్డీఎల్‌సీఈ మైదానంలో కోలాటం ఆడుతున్న మహిళలు



హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



వరంగల్ పోచమ్మమైదాన్‌లోని ధృవ మహిళా జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు

ఉత్తమ ప్రైవేట్ టీచర్లకు సన్మానం

హన్మకొండ: హనుమకొండ నయీంనగర్‌లోని వాగ్దేవి కళాశాలలో ప్రైవేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ ప్రైవేట్ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. రూ.5 లక్షల ప్రమాద బీమా కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యలను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతానని చెప్పారు. కార్యక్రమంలో తిరునహరి శేషు, అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.